1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 03 సంచిక : 160

బుధవారం 17 జూన్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.




## అవకాశాల వేదికగా అమరావతి.. సింగపూర్ పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 16)

అమరావతిని సందర్శించి సరికొత్త ఆలోచనలతో అవకాశాలను వినియోగించుకోవాలని సింగపూర్ పారిశ్రామికవేత్తలకు ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. సింగపూర్‌లో జరుగుతున్న వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా లీడర్‌షిప్ ప్లీనరీ–2లో 'కెన్ స్మార్ట్ సిటీస్ లవ్ హ్యూమన్స్' అనే అంశంపై చంద్రబాబు ప్రసంగించారు. 25 ఏళ్ల క్రితం తాను ఐటీ గురించి మాట్లాడానని గుర్తు చేశారు. ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్‌తో ఈరోజు తెలుగువాళ్లు తలసరి ఆదాయంలో ముందున్నారని వెల్లడించారు. మిగతా 2లో

## 'దిశ' ఫెయిల్.. 'శక్తి' సక్సెస్: అనిత



ఏపీలో క్రైం రేటు 14.1 శాతం తగ్గిందన్న అనిత

గత ప్రభుత్వ హయాంలో దిశ చట్టం అమలు కాలేదని విమర్శ

ఇప్పటి వరకు 2,366 గంజాయి కేసులు నమోదు చేశామని వెల్లడి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 16)

ఏ రాష్ట్రానికైనా పెట్టుబడులు, పరిశ్రమలు రావాలంటే అక్కడ శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉండాలని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఈరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వ పోలీసింగ్ తీరుపై ఆమె పూర్తి స్థాయి రిపోర్ట్ కార్డ్‌ను బయటపెట్టారు. గత ప్రభుత్వ హయాంలో 'దిశ' చట్టం అమలు కాలేదని విమర్శిస్తూ.. తమ హయాంలో మిగతా 2లో

## జులై మూడో వారంలో 'తల్లికి వందనం'..

విద్యాశాఖ అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష

వచ్చే నెలలో 'తల్లికి వందనం' పథకం అమలుకు చర్యలు

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలని మంత్రి లోకేష్ ఆదేశం

జూన్ 29న షైనింగ్ స్టార్స్, జులైలో మెగా పీటీఎం నిర్వహణకు నిర్ణయం

వివిధ 'సెట్'లను సకాలంలో నిర్వహించాలని ఉన్నత విద్యాశాఖకు సూచన

ఏపీకి ఎన్‌సీసీ స్టేట్ డైరెక్టరేట్ మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 16)

రాష్ట్ర విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి, విద్యార్థులకు నాణ్యమైన భవిష్యత్తును అందించే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విద్యాశాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఆర్థిక సాయం అందించే 'తల్లికి వందనం' పథకాన్ని జులై మూడో వారంలో అమలు చేసేందుకు సిద్ధం కావాలని అధికారులను మిగతా 2లో

# సింగపూర్ సమ్మిట్‌లో అమరావతి బ్రాండింగ్..

## చంద్రబాబు కీలక ప్రసంగం



సింగపూర్‌లో వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లో ప్రసంగించిన సీఎం చంద్రబాబు

సరికొత్త ఆలోచనలతో అమరావతికి రావాలని పెట్టుబడిదారులకు ఆహ్వానం

అభివృద్ధికి, సంపద సృష్టికి సైబరాబాద్ నిదర్శనమని వ్యాఖ్య

ప్రజా రాజధానిగా అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని వెల్లడి

సింగపూర్ ఇన్నోవేషన్, టెక్నాలజీ ప్రదర్శన స్టాళ్లను సందర్శించిన ముఖ్యమంత్రి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 16)

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అవకాశాల గనిగా అభివర్ణించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సరికొత్త ఆలోచనలతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చారు. సింగపూర్‌లో జరుగుతున్న 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో భాగంగా తన పర్యటన రెండో రోజు ఆయన 'కెన్ స్మార్ట్ సిటీస్ లవ్ హ్యూమన్స్' అనే అంశంపై ప్లీనరీలో ప్రసంగించారు. అమరావతిని ఒక ప్రజా రాజధానిగా, ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.అమరావతిని కేవలం పరిపాలనా నగరంగా కాకుండా, ఒక నాలెడ్జ్ సిటీగా తీర్చిదిద్దుతున్నామని, ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థలు వస్తున్నాయని చంద్రబాబు వివరించారు. మిగతా 2లో

## మద్యం కుంభకోణం దర్యాప్తు అంతిమ లబ్ధిదారు వరకూ చేరుతుంది



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 16)

"వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం దేశంలోనే అతి పెద్దది. దర్యాప్తు అంతిమ లబ్ధిదారు వరకూ చేరుతుంది. ఈ కుంభకోణంలో భాగస్వాములైన వారెవరినీ వదిలిపెట్టేది లేదు" అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఎక్సైజ్ శాఖ పురోగతిపై రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. "జగన్ పాలనలో మద్యం కుంభకోణం ద్వారా రూ.3,112 కోట్లు దోచుకున్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక శ్వేతపత్రంలో వెల్లడించాం. సిట్ దర్యాప్తులోనూ రూ.3,500 కోట్లకు పైగా కొల్లగొట్టారని తేలింది. ఈ కేసులో 52 మంది నిందితుల్ని గుర్తించారు. మిగతా 2లో

## రూ.2,500 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో రహదారులు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 16)



గిరిజన ప్రాంతాల్లో రూ.2,500 కోట్లతో రహదారుల నిర్మాణం చేపట్టామని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. ఇప్పటికే 90 శాతం గ్రామాలకు రోడ్లు నిర్మించామని వెల్లడించారు. ఈ నెల 20న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖల్లో రెండేళ్ల ప్రగతిని సచివాలయంలో మంత్రి సోమవారం విలేకరులకు వివరించారు. 'గిరిజన యువతకు ట్రైకార్ రుణాల్ని పునరుద్ధరించాం. గిరిశిఖర గ్రామాల్లో కంటైనర్ ఆసుపత్రుల్ని నిర్మిస్తున్నాం. త్వరలో 1,789 మంది పారిశుద్ధ్య సిబ్బందిని పొరుగు సేవల మిగతా 2లో


## మంత్రి అనితపై చేసిన వ్యాఖ్యలను అమర్‌నాథ్ వెనక్కి తీసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 16)

హోంమంత్రి అనితను ఉద్దేశించి మాజీ మంత్రి, వైకాపా నాయకుడు గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలను ఆయన బేషరతుగా వెనక్కు తీసు కోవాలని, మహిళలకు క్షమాపణ చెప్పాలని తెదే పా రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మిగతా 2లో

## కులాల మధ్య చిచ్చుపెట్టడం జగన్‌కు అలవాటు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 16)

కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడం వైకాపా అధినేత జగన్‌కు మొదటి నుంచీ అలవాటేనని తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాజధాని అమరావతి మొదలు.. మెగా డీఎస్సీ వరకు ఒక సామాజికవర్గాన్ని లక్ష్యంగా చేసుకొని ఆయన విషం చిమ్ముతున్నారని దుయ్యబట్టారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. "డీఎస్సీ క్రీడా కోటాలో ఓసీలకు 42 పోస్టులు దక్కితే.. 2లో



## కేంద్ర జలశక్తి మంత్రితో పవన్ భేటీ.. 'సూరత్ నమూనా'పై కీలక చర్చ!

### సీఆర్ పాటిల్ తో పవన్ కల్యాణ్ భేటీ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 16)

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత తీరలేదని చెప్పిన పవన్

నదీ జలాల స్వచ్ఛతపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచన

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. ఈరోజు ఆయన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలోని తాగునీటి ఎద్దడి, కలుషితమవుతున్న నదుల పరిరక్షణ, జల్ జీవన్ మిషన్ అమలు వంటి కీలక అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో ఇంకా నీటి కొరత తీరలేదని పవన్ కల్యాణ్ కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు స్థిరమైన తాగునీటి సరఫరా అందించడానికి గుజరాతలోని 'సూరత్ నమూనా'ను అధ్యయనం చేయాలని అధికారులకు పవన్ సూచించారు. సూరత్‌లో పారిశ్రామిక వ్యర్థ జలాలను శుద్ధి చేసి మళ్లీ ఎలా విజయవంతంగా వినియోగిస్తున్నారో, అదే విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని అన్నారు.గోదావరి పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో నదీ జలాల స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పవన్ స్పష్టం చేశారు. పారిశ్రామిక కాలుష్యం వల్ల ఏపీలోని నదులు, జలవనరులు దారుణంగా దెబ్బతింటున్నాయని మిగతా 2లో

## వైకాపా పాలనలో నిర్లక్ష్యం వల్లే తుంగభద్ర గేటు కొట్టుకుపోయింది



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 16)

వైఎస్ జగన్ నిర్లక్ష్యం కారణంగానే తుంగభద్ర జలాశయం 19వ గేటు కొట్టుకుపోయిందని జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. ఆ డ్యాం గేట్లు మార్చాల్సి ఉందని అధికారులు ఐదేళ్లుగా మిగతా 2లో

## దేశంలోనే మోస్ట్ ఇన్‌స్టాగ్రామబుల్ ల్యాండ్ స్కేప్‌గా అరకు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 16)

రాష్ట్ర పర్యాటక రంగానికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు




దక్కింది. దేశంలోనే మోస్ట్ ఇన్‌స్టాగ్రామబుల్ ల్యాండ్ స్కేప్‌గా ఇండియన్ రూట్స్–ఎడిటర్స్ ఛాయిస్ విభాగంలో 'అరకు'కు 2లో

# విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)

రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సంబరాలు ఈ నెల 18న ఒంగోలు నగరంలోని ఎస్జివిఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఎస్జివిఎస్ కళ్యాణ మండపాన్ని సందర్శించి, విజయోత్సవ సంబరాల ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించేలా, ఎలాంటి పోరాపాట్లుకు తావివ్వకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి మాధురి, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, డ్వామా పిడి జోసఫ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో ఎంఈఓ ఆకస్మిక తనిఖీ



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, జూన్ 16)

మండలంలోని మేదరమెట్ల సెయింట్ ఆర్నాల్డ్స్ ప్రైవేట్ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి పున్నయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, ప్రభుత్వ నిబంధనల అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫీజుల వివరాల నోటీస్ బోర్డును తల్లిదండ్రులకు స్పష్టంగా కనిపించే విధంగా బయట ప్రదర్శించాలని యాజమాన్యానికి సూచించారు. అలాగే విద్యార్థులకు పాఠశాల యాజమాన్యమే నోట్ పుస్తకాలు, యూనిఫాంలు విక్రయించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ, అలాంటి చర్యలకు పాల్పడవద్దని ఆదేశించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధన విధానం, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ఎన్‌సీసీ విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన




(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, జూన్ 16)

మహిళా భద్రత, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, గంజాయి దుష్ప్రభావాలపై ఎన్‌సీసీ విద్యార్థులకు పోలీసులు మంగళవారం అవగాహన కల్పించారు. చల్లారెడ్డిపాలెంలోని సెయింట్ ఆన్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలకు చెందిన సుమారు 500 మంది ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు. చీరాల రూరల్ సీఐ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మహిళలపై వేధింపులను సహించకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. శక్తి యాప్, 112 సేవల వినియోగంపై వివరించారు. వేటపాలెం ఎస్సై జనార్ధన్ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, ఎన్‌సీసీ అధికారులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# అవకాశాల వేదికగా అమరావతి.. సింగపూర్ పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు

ఇప్పుడు ఏఐ వచ్చిందని వ్యాఖ్యానించారు. పీపుల్ ఫస్ట్ తమ విధానమని.. ఈక్విటీ, నేచర్, ఆపర్చ్యునిటీ, లివబుల్ సిటీగా అమరావతి ఉంటుందని స్పష్టం చేశారు.

అంతర్జాతీయ మౌలిక వసతులతో అవకాశాల వేదికగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామని వివరించారు. కృష్ణానది, ఇన్నర్ – ఔటర్ రింగ్ రోడ్లు, ఐకానిక్ బ్రిడ్జిలతో అద్భుతంగా అమరావతి రూపుదిద్దుకుంటోందని తెలిపారు. స్పోర్ట్స్, ఫైనాన్షియల్, నాలెడ్జ్, జస్టిస్, టూరిజం, హెల్త్, మీడియా వంటి కాన్సెప్ట్స్ తీసుకున్నామని వెల్లడించారు. ఒకే ఒక్క పిలుపుతో రాజధాని కోసం రైతులు 35 వేల ఎకరాలను అప్పగించారని, దాన్లో కొంత భాగాన్ని అభివృద్ధి చేసి రైతులకు తిరిగి ప్లాట్లుగా ఇస్తున్నట్లు చెప్పారు. 21 కి.మీ పొడవునా.. వాటర్ ఫ్రంట్ నగరంగా అమరావతి ఉంటుందని స్పష్టం చేశారు. సైక్లింగ్, వాకింగ్ ట్రాక్, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్, అండర్ గ్రౌండ్ యుటిలిటీస్, గ్రీన్ ఎనర్జీ, నెట్ జీరో లక్ష్యంగా రాజధాని నిర్మాణం జరుగుతోందని తెలిపారు. సైబరాబాద్‌లో నాడు ఎకరం రూ.2 లక్షలు ఉంటే... నేడు రూ.200 కోట్లకు పెరిగిందని గుర్తు చేశారు. అభివృద్ధి జరిగితే సంపద సృష్టి సాధ్యమవుతుందనేందుకు సైబరాబాద్ నిదర్శనమన్నారు. అమరావతిని నాలెడ్జ్ సిటీగా చేస్తున్నామని, జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థలు తీసుకువస్తున్నామన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ హబ్, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రత్యేక ఆకర్షణలన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా అమరావతి నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు.

# రూ.2,500 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో రహదారులు

ప్రాతిపదికన నియమిస్తాం. రూ.6 కోట్లతో ఆరు ఐటీడీఏల పరిధిలో మల్టీపర్పస్ మార్కెటింగ్ కేంద్రాలను అందుబాటులోకి తెస్తాం. అర్హులైన గిరిజన రైతులకు త్వరలో ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలిస్తాం. అంగన్‌వాడీల వేతనాల పెంపు ప్రభుత్వ పరిశీలనలో ఉంది. త్వరలో 1,000 మంది అంగన్‌వాడీ సిబ్బందిని నియమిస్తాం. కొత్తగా 26 వన్‌స్టాప్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. రూ.114 కోట్లతో విశాఖలో మూడు వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను అందుబాటులోకి తీసుకొస్తాం' అని వెల్లడించారు. మెగా డీఎస్సీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు వారి రిజర్వేషన్ ప్రకారమే ఉద్యోగాలు వచ్చాయని.. అలా చేయడం తప్పంటారా అని జగన్‌ను ప్రశ్నించారు. ఒకే సామాజిక వర్గానికి క్రీడా కోటాలో పోస్టులిచ్చారని వైకాపా నాయకులు ఆరోపించడం సిగ్గుచేటని మండిపడ్డారు.

# మంత్రి అనితపై చేసిన వ్యాఖ్యలను అమర్‌నాథ్ వెనక్కి తీసుకోవాలి

డిమాండ్ చేశారు. ఆయన గాజువాకలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళిత మహిళ అయిన అనితను ఉద్దేశించి ముఖానికి కిలో మేకప్ వేసుకుంటుందని అమర్‌నాథ్ వ్యాఖ్యానించారన్నారు. ఈ వ్యాఖ్యలు మహిళలపై అమర్‌నాథ్‌కు ఉన్న గౌరవాన్ని తెలియజేస్తున్నాయన్నారు.

# మద్యం కుంభకోణం దర్యాప్తు అంతిమ లబ్ధిదారు వరకూ చేరుతుంది

17 మందిని అరెస్టు చేశారు. రూ.260 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేశారు. రూ.20 కోట్లు నగదు స్వాధీనం చేసుకున్నారు" అని వివరించారు. ప్రభుత్వంపై బురదచల్లాలనే కుట్రతో ఆ పార్టీ నేతలు జోగి రమేష్, ఆయన సోదరుడు రాము ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ కేంద్రం ఏర్పాటు చేయించినట్లు తేలిందని పేర్కొన్నారు. ప్రధానాంశాలివి..

**రూ.18,860 కోట్ల ఆదాయం కోల్పోయాం**

మద్యపాన నిషేధం అమలు చేస్తామనే హామీతో 2019లో అధికారంలోకి వచ్చిన జగన్.. చివరకు అస్తవ్యస్త విధానాన్ని తెచ్చి, మద్యం ధరలు 75% పెంచేశారు. ఫలితంగా సుంకం చెల్లించని మద్యం రాష్ట్రంలోకి భారీగా వచ్చేసింది. వారి ఐదేళ్ల పాలనలో రూ.18,860 కోట్ల మేర ఆదాయం కోల్పోయాం. సొంత పార్టీ నేతలకు ప్రభుత్వ దుకాణాలు అప్పగించి, వాటిలో నాటి ప్రభుత్వ పెద్దల సొంత బ్రాండ్లు మాత్రమే అమ్మేలా చేశారు. లీలా, అదాన్ వంటి కొత్త కంపెనీల బ్రాండ్లకు చెందినవే రూ.20,356 కోట్ల విక్రయాలు జరిగాయి. రాష్ట్రంలోని 20 డిస్టలరీల్లో 60% ఉత్పత్తి సామర్థ్యాన్ని తమ పరం చేసుకున్నారు. డిజిటల్ చెల్లింపులకు అంగీకరించలేదు. రూ.99,411 కోట్ల విక్రయాలు నగదు రూపంలోనే చేశారు. కల్తీ మద్యం తాగి అనేక మంది కిడ్నీలు పాడయ్యాయి. 40 వేల మంది మహిళలు వితంతువులు అయ్యారు. ఈ ఉసురు అంతా గత ప్రభుత్వానిదే.

**పారదర్శక విధానాలతో 10% వృద్ధి**

కూటమి ప్రభుత్వ ఏర్పాటైన వెంటనే పారదర్శకతతో కూడిన నూతన మద్యం విధానం తీసుకొచ్చాం. దరఖాస్తు రుసుముల రూపంలో రూ.19 వేల కోట్లు ఆదాయం వచ్చింది. మద్యం నాణ్యత పరీక్షల కోసం 4 ప్రాంతాల్లో ల్యాబ్‌లు పెట్టి 13 రకాల పరీక్షలు చేయిస్తున్నాం. పర్యాటకానికి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలోనే బీచ్‌షాక్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేస్తున్నాం. ఇవి మిగతా రాష్ట్రాల్లోనూ ఉన్నాయి.

# వైకాపా పాలనలో నిర్లక్ష్యం వల్లే తుంగభద్ర గేటు కొట్టుకుపోయింది

చెబుతున్నా నాటి వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దికాలానికే గేటు కొట్టుకుపోయిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే కన్నయ్యనాయుడును పంపించి, డ్యాంలో నీళ్లుండగానే గేట్ల మరమ్మతులు పూర్తిచేయించారన్నారు. కర్నూలులో సోమవారం ఆయన జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేల సమక్షంలో జల వనరులశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 25న కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ చేతులమీదుగా తుంగభద్ర గేట్ల ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 24 నెలల్లో సాగునీటి ప్రాజెక్టులకు మొత్తం రూ.24 వేల కోట్లు వెచ్చిస్తే ఒక్క రాయలసీమలోనే రూ.12,450 కోట్లు ఖర్చుచేశామని వెల్లడించారు. 2014-19 మధ్య కూడా తాము రాయలసీమకు రూ.12 వేల కోట్లు వెచ్చిస్తే.. జగన్ 2019-24 మధ్యకాలంలో రూ.2 వేల కోట్లు మాత్రమే వెచ్చించారన్నారు. కూటమి ప్రభుత్వం మొత్తం రూ.203 కోట్లు కేటాయించి డ్యాం మరమ్మతులు చేయిస్తోందని చెప్పారు. రాయలసీమ బిడ్డనని చెప్పే జగన్.. సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేసి రాయలసీమ ద్రోహిగా మిగిలారని విమర్శించారు.

# దేశంలోనే మోస్ట్ ఇన్‌స్టాగ్రామబుల్ ల్యాండ్ స్కేప్‌గా అరకు

జాతీయ అవార్డు లభించింది. గోవాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ శెకావత్ చేతుల మీదుగా ఈ అవార్డును రాష్ట్ర టూరిజం అథారిటీ చీఫ్ మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్స్ అధికారి పద్మారాణి శీలా అందుకున్నారు.

అంతకుముందు కార్యక్రమాన్ని గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు ప్రారంభించారు.

# కులాల మధ్య చిచ్చుపెట్టడం జగన్‌కు అలవాటు

అందులో కమ్మ సామాజికవర్గం వారు 9 మందే ఉన్నారు. కానీ, వైకాపా అనుకూల మీడియాలో అన్ని పోస్టులనూ ఆ సామాజికవర్గానికే ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజా రాజధాని నిర్మాణానికి ఎస్సీలు అత్యధికంగా భూములిస్తే.. దానిపైనా తప్పుడు ప్రచారం చేశారు" అని మండిపడ్డారు. మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి వైకాపా ముఠా కోర్టుల్లో 240 కేసులు వేసిందని గుర్తుచేశారు. "మొదట పేపర్ లీక్ అయ్యిందన్నారు. తర్వాత ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి నవీన్ కథను తెరపైకి తెచ్చారు. క్రీడా కోటా, మహిళలు, దివ్యాంగుల రిజర్వేషన్లపై అడ్డగోలు అభ్యంతరాలు లేవనెత్తారు. నిరుద్యోగుల జీవితాలతో వైకాపా నాయకులు ఆడుకుంటున్నారు" అని మండిపడ్డారు.

# కేంద్ర జలశక్తి మంత్రితో పవన్ భేటీ.. 'సూరత్ నమూనా'పై కీలక చర్చ!

ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమలు వదిలే వ్యర్థాల వల్ల నదులు కలుషితం కాకుండా 'జీరో లిక్విడ్ డిశ్చార్జ్' విధానాన్ని కఠినంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

# జులై మూడో వారంలో 'తల్లికి వందనం'..

ఆదేశించారు. దీంతో పాటు, పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల, ఉన్నత విద్యాశాఖల అధికారులతో మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. 'తల్లికి వందనం' పథకం అమలుపై ప్రధానంగా చర్చించారు. తల్లుల ఆధార్ వెరిఫికేషన్ ప్రక్రియ దాదాపుగా పూర్తయిందని, జులై మూడో వారంలో పథకాన్ని అమలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు మంత్రికి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని లోకేశ్ స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు జూన్ 29న 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమం, తల్లిదండ్రులను భాగస్వాములను చేసేందుకు జులై మూడో వారంలో 'మెగా పీటీఎం' నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. మిగులు ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియపైనా చర్చించారు. పాఠశాల విద్యపై సమీక్ష అనంతరం, ఉన్నత విద్యారంగంపై మంత్రి లోకేశ్ దృష్టి సారించారు. రాష్ట్రంలో నిర్వహించే ఎప్‌సెట్, పాలిసెట్, ఆర్‌సెట్ వంటి 12 రకాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (సెట్)ల నిర్వహణలో ఎలాంటి జాప్యం జరగకూడదని గట్టిగా ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా నోటిఫికేషన్లు విడుదల చేసి, నిర్ణీత గడువులోగా అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. జాతీయ స్థాయి పరీక్షలు, పొరుగు రాష్ట్రాల సెట్ల తేదీలను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా షెడ్యూల్ ఖరారు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 254 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో 1.88 లక్షల ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి ఎప్‌సెట్ నోటిఫికేషన్ సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లో సీట్ల పెంపును పరిశీలించాలని, ముఖ్యంగా డిమాండ్ ఉన్న మెకానికల్, సివిల్ బ్రాంచ్ లపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రానికి ప్రపంచస్థాయి విద్యాసంస్థలను తీసుకురావడం ద్వారా ఉన్నత విద్యా ప్రమాణాలను పెంచాలని మంత్రి ఆకాంక్షించారు. థాపర్ ఇనిస్టిట్యూట్, జేమ్స్ కుక్ యూనివర్సిటీ, మెల్ బోర్న్ యూనివర్సిటీ వంటి ప్రతిష్ఠాత్మక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు చూపుతున్న ఆసక్తిపై చర్చించారు. ముఖ్యంగా, జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని లోకేష్ ఆదేశించారు.

ఇదే సమయంలో, రాష్ట్రంలో ఎన్‌సీసీ కార్యకలాపాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేక 'ఎన్‌సీసీ స్టేట్ డైరెక్టరేట్'ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో ఏపీ యువతకు సైనిక శిక్షణలో మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి జె. శ్యామలరావు, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా, ఉన్నతవిద్యా కమిషనర్ నారాయణ్ భరత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# 'దిశ' ఫెయిల్.. 'శక్తి' సక్సెస్: అనిత

క్రైం రేట్ గణనీయంగా తగ్గిందని లెక్కలతో సహా వివరించారు. ఏపీలో క్రైం రేటు 14.1 శాతం తగ్గిందని హోంమంత్రి వెల్లడించారు. సీసీటీవీలు, డ్రోన్ టెక్నాలజీ వాడకం వల్లే ఇది సాధ్యమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాల టార్గెట్ పెట్టుకోగా, ఇప్పటికే 70 శాతం పూర్తి చేశామని, నేరం జరిగిన 24 గంటల్లోనే నిందితులను పట్టుకుంటున్నామని చెప్పారు. మహిళలపై నేరాల్లో 6.9 శాతం తగ్గుదల నమోదైందని తెలిపారు. తాము ఐజీ స్థాయి అధికారితో 'శక్తి యాప్' తెచ్చామని, దీనిని 1.5 కోట్ల మంది డౌన్లోడ్ చేసుకున్నారని తెలిపారు. లైంగిక నేరాల దర్యాప్తు నాణ్యత 31 శాతం నుంచి ఏకంగా 90 శాతానికి పెరిగిందని, 591 మందికి శిక్షలు పడ్డాయని వివరించారు. 'ఈగల్ టీమ్' ద్వారా నార్కోటిక్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని, ఏపీ మోడల్‌ను తెలంగాణ కూడా అనుసరిస్తుండడం మనకు గర్వకారణమన్నారు. ఇప్పటివరకు 2,366 గంజాయి కేసులు నమోదు చేసి, 986 మందిని అరెస్ట్ చేశామన్నారు. అలాగే సైబర్ క్రైమ్స్ కోసం ప్రత్యేక 'వార్ రూమ్' ఏర్పాటు చేస్తున్నామని, రూ.247 కోట్ల సైబర్ ఫ్రాడ్ మనీని ఫ్రీజ్ చేయడంతో పాటు 8 వేలకు పైగా ఇల్లీగల్ ఆన్‌లైన్ కంటెంట్‌ను తొలగించామని స్పష్టం చేశారు.

# సింగపూర్ సమ్మిట్‌లో అమరావతి బ్రాండింగ్..


క్రీడలు, ఆర్థిక, విజ్ఞానం, న్యాయ, పర్యాటక, ఆరోగ్యం, మీడియా వంటి థీమ్ లతో అమరావతిని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. క్వాంటం కంప్యూటింగ్ హబ్, డిజిటల్ మౌలిక వసతులు దీనికి ప్రత్యేకతను తెస్తాయని పేర్కొన్నారు. 21 కిలోమీటర్ల కృష్ణా నది తీరం వెంబడి వాటర్ ఫ్రంట్ సిటీగా, ఇన్నర్-ఔటర్ రింగ్ రోడ్లు, ఐకానిక్ వంతెనలతో అమరావతి అద్భుతంగా రూపుదిద్దుకోనుందని అన్నారు. సైక్లింగ్, వాకింగ్ ట్రాక్‌లు, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, భూగర్భ యుటిలిటీస్, గ్రీన్ ఎనర్జీ, నెట్ జీరో ఉద్గారాల లక్ష్యంగా రాజధాని నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా, తమ పిలుపు మేరకు రైతులు 35 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా రాజధాని కోసం ఇచ్చారని, ఆ భూమిని అభివృద్ధి చేసి రైతులకు ప్లాట్ల రూపంలో తిరిగి ఇచ్చే ల్యాండ్ పూలింగ్ మోడల్‌ను ఆయన సదస్సులో వివరించారు. అభివృద్ధి ద్వారానే సంపద సృష్టి సాధ్యమని చెప్పేందుకు తాను గతంలో నిర్మించిన సైబరాబాద్‌ను చంద్రబాబు ఉదాహరణగా చూపారు.

"25 ఏళ్ల క్రితం నేను ఐటీ గురించి మాట్లాడాను. భవిష్యత్తును ముందుగానే ఊహించి 'ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్' తీసుకున్నాం. దాని ఫలితంగానే నేడు తెలుగువారు తలసరి ఆదాయంలో ముందున్నారు. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) గురించి ఆలోచిస్తున్నాం," అని ఆయన అన్నారు. నాడు తాను నిర్మించిన సైబరాబాద్ నేడు తెలంగాణకు ప్రధాన ఆదాయ వనరుగా మారిందని, ఒకప్పుడు ఎకరం రూ.2 లక్షలు ఉన్న భూమి ఇప్పుడు రూ.200 కోట్లకు పెరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత మరోసారి కొత్త నగరాన్ని నిర్మించే అవకాశం తనకు దక్కిందని పేర్కొన్నారు.

ప్రసంగం అనంతరం, సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సింగపూర్ ఇన్నోవేషన్, టెక్నాలజీ ప్రదర్శన స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించారు. సింగపూర్ పెవిలియన్‌లోని అత్యాధునిక పట్టణాభివృద్ధి నమూనాలను, 'ఇన్నోవేటర్స్ అలే'లో స్టార్టప్‌ల ఆవిష్కరణలను, గూగుల్ స్టాల్‌ను ఆసక్తిగా పరిశీలించారు. టెక్నాలజీ ఆధారిత పాలనలో సింగపూర్ అనుభవాలను అడిగి తెలుసుకున్నారు.

# 18న పుంగనూరు నందు మెగా జాబ్ మేళా

## 139 బీసీ కులాల జేఏసీ – రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)

ఈ నెల 18వ తేదీ నాడు భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ పుట్టినరోజు సందర్భంగా పుంగనూరు నందు మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబు మేళా కార్యక్రమంలో నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందవలసిందిగా శ్రీనివాసులు తెలిపారు. 10వ తరగతి నుండి పీజీ వరకు చదువుకున్న యువతీ, యువకులకు జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాల్సిందిగా తెలిపారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
17.06.26 బుధవారం


# వెలిగొండ నిర్వాసితులకు
# ఆర్‌అండ్‌ఆర్ పరిహారం

**అదనపు బడ్జెట్‌లో రూ.905 కోట్లు కేటాయించిన సిఎం చంద్రబాబు**

**నల్లమలసాగర్ నింపడమే లక్ష్యంగా వెలిగొండ పనులు**

**టన్నెల్స్‌లో లైనింగ్, టిబిఎం తొలగింపు ముమ్మరం**

**ఆగస్టు నాటికి ప్రాజెక్టు పూర్తి చేస్తాం**

**క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 16)**

ఈ నెలలో సిఎం చంద్రబాబు చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ పరిహారం అందిస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. నల్లమలసాగర్ రిజర్వాయర్‌లో నీళ్ళు నింపడానికి నిర్వాసితుల పునరావాసానికి అదనపు బడ్జెట్‌లో రూ.905 కోట్లు కేటాయించామని స్పష్టం చేశారు. మంగళవారం అధికారులతో కలసి దోర్నాలలో వెలిగొండ ప్రాజెక్టు జంట సొరంగాల్లోకి వెళ్ళి టన్నెల్ లైనింగ్, టన్నెల్ బోరింగ్ మెషిన్ తొలగింపు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వెలిగొండ ప్రాజెక్టులో హెడ్ రెగ్యులేటర్ల రిటైనింగ్ వాల్, వింగ్స్, రిటర్న్స్ పనులు పూర్తి చేశామని తెలిపిన మంత్రి నిమ్మల కొల్లంవాగు నుండి 1 టిఎంసి నీరు టన్నెల్స్‌లోకి చేరేలా 1.80లక్షల క్యూబిక్ మీటర్లకు గానూ ఇప్పటికి 58 వేల క్యూబిక్ మీటర్ల మక్ తొలగించామన్నారు. అదే విధంగా టన్నెల్1లో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మక్ తొలగింపు పనులలో ఇప్పటికి 40 వేల క్యూబిక్ మీటర్లు తొలగించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 20 నెలలో టన్నెల్2లో 7 కి.మీ లైనింగ్‌కి గానూ 5.5 కి.మీ లైనింగ్ పనులు పూర్తి చేశామని, మిగిలిన 1.5 కి.మీ లైనింగ్, జూలై చివరి నాటికి పూర్తి చేసేలా పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. 5 ఏళ్ళ వైసిపి పాలనలో హైకోర్టు ఆదేశాలతో టన్నెల్-2 లో చిక్కుకుపోయిన టన్నెల్ బోరింగ్ మెషిన్ వెలికితీత పనులు చేపట్టి, మొత్తం 7 కంపార్ట్మెంట్ లలో ఇప్పటికి 3 కంపార్ట్ మెంట్లు బయటకు తీసుకొచ్చాం అని టన్నెల్ బోరింగ్ మెషిన్‌లో క్లిష్టమైన హెడ్‌ను అక్కికక్కడే టన్నెల్ లోనే పూడ్చిపెట్టడానికి అవకాశాలు పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ఫీడర్ కెనాల్‌లో 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ పనులు, జనవరిలో ప్రారంభించి నేటికి 5 నెలల్లో పూర్తి చేశామని మంత్రి నిమ్మల తెలిపారు. నత్తనడకన సాగుతున్న 21 కి.మీ లైనింగ్ పనులు వేగవంతం చేయాలని అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. మెంథా తుఫాన్ కారణంగా ఫీడర్ కెనాల్‌లో పడిన భారీ గండికి సిసి వాల్ నిర్మించి పూర్తి చేయబోతున్నామన్నారు. తీగలేరు, ఈస్టర్న్ మెయిన్ కెనాల్స్‌తో




పాటు పర్మనెంట్ డైవర్షన్ రోడ్డు పనులు సైతం జూన్ నెలాఖరు నాటికి పూర్తికానున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం, సీజన్ మొదలయ్యే నాటికి నల్లమలసాగర్ రిజర్వాయర్ నింపేలా పనులు జరుగుతున్నాయని తెలిపారు. వైసీపీ నాయకులు వెలిగొండకు బడ్జెట్‌లో నిధులు కేటాయించడం లేదు అంటూనే వెనుకబడిన ప్రకాశం జిల్లా ప్రజలకు తమ గొడ్డలి పార్టీ నాయకుడు చేసిన మోసాన్ని ఒప్పుకున్నారని అన్నారు. 5 ఏళ్లలో నిర్వాసితులకు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా వారిని ఇబ్బంది పెట్టారని, కూటమి ప్రభుత్వం అదనపు బడ్జెట్‌లో నిధులు కేటాయించి వారికి అండగా నిలబడ్డామని స్పష్టం చేశారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, జలవనరుల శాఖ సలహాదారు ఎం వెంకటేశ్వరరావు, వెలిగొండ ప్రాజెక్ట్ సీఈ రమేష్ బాబు, ఎస్ఈ అబూతలేం, ఇతర ఉన్నతాధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# యోగేంద్ర ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ ఎం విజయ సునీత



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జూన్ 16)**

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ త్రిపురాంతకేశ్వర ఆలయ ప్రాంగణంలో 18వ తేదీ జరగబోయే యోగేంద్ర ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు పరిశీలించారు. యోగాంధ్రాకు వచ్చే సిబ్బందికి ప్రాంగణంలో ఏ ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు సక్రమంగా నివర్తించాలని మండల అధికారులను ఆదేశించారు. అనంతరం శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి దర్శించుకుని వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు విశ్వ నారాయణ శాస్త్రి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. (తరువాయి 4లో...)

# భూ సమస్యల పరిష్కారంలో ప్రజా సంతృప్తి స్థాయి పెరిగేలా దృష్టి సారించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 16)**

భూ సమస్యల పరిష్కారంలో ప్రజా సంతృప్తి స్థాయి పెరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్, రాష్ట్ర భూ పరిపాలనా శాఖ ముఖ్య కమిషనర్ జి జయలక్ష్మితో కలిసి రాష్ట్రంలో 22ఏ భూ సమస్యల పరిష్కారం, రీ సర్వే, రెవెన్యూ సమస్యల పై పిజిఆర్ఎస్‌లో (తరువాయి 4లో...)

# మీ స్పందన స్ఫూర్తిదాయకం..!

**గుడ్ సమారిటన్లను సన్మానించిన జాయింట్ కలెక్టర్**

**ప్రతి ప్రాణం విలువైనది**

**ప్రమాదాల నివారణకు సమిష్టి కృషి**

**రహదారి భద్రత కమిటీ సమావేశంలో**

**కల్పనాకుమారి దిశా నిర్దేశం**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 16)**

రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి చెప్పారు. ప్రమాదాలకు గురైన వారికి సత్వర వైద్య సహాయం అందడంలో ప్రజలు కూడా తమ వంతు బాధ్యత వహించేలా వారికి విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. మంగళవారం ప్రకాశం భవనంలో ఆమె అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. ప్రాణాపాయ ప్రమాదాలు గత ఏడాదితో పోల్చితే 25 శాతం తగ్గాయని పోలీస్ అధికారులు ఈ సమావేశంలో వివరించారు. దీనిపై ఆమె స్పందిస్తూ ప్రతి ప్రాణం విలువైనదని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఒక్కరు కూడా చనిపోకూడదని చెప్పారు. మరమ్మతులు, రహదారులపై అవసరమైన చోట బారికేడ్లు, సిమెంట్ బ్లాక్స్, బ్లింకింగ్ లైట్స్, సైన్ బోర్డ్స్ వంటివి ఏర్పాటు చేయటంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె దిశా నిర్దేశం చేశారు. ప్రమాదాలు జరగకుండా అధికార యంత్రాంగపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రమాదాలకు గురైన వారికి వైద్య సహాయం అందటంలో జాప్యం లేకుండా చూడాలన్నారు. ఈ విషయంలో ప్రజల కూడా సహకరించాలని ఆమె కోరారు. ప్రమాద సమాచారాన్ని వెంటనే పోలీసులకు, వైద్యులకు తెలియజేయాలని చెప్పారు. ఈ విధమైన సహాయం చేయడం ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడినవారవుతామని అన్నారు. ఇలాంటి గుడ్ సమారిటన్లను ప్రభుత్వం అభినందిస్తుందని, 'పోలీస్ విచారణ'ల పేరుతో (తరువాయి 4లో...)




# వెలిగొండ నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ పరిహారం









# భూ సమస్యల పరిష్కారంలో ప్రజా సంతృప్తి స్థాయి పెరిగేలా దృష్టి సారించాలి




అర్జీల పరిష్కారం, సీజనల్ కండిషన్స్ (ప్రకృతి వ్యవసాయ పద్ధతి, వాతావరణ మార్పుల నుంచి పంటలను కాపాడటానికి) నీట్ పరీక్షలు, చేపట్టవలసిన చర్యలు తదితర అంశాల పై రాష్ట్రంలోని అన్నీ జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భం గా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారంలో ప్రజా సంతృప్తి పెరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 22ఏ భూ సమస్యల పరిష్కారం పై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏదైనా భూ సమస్య పై అర్జీ వచ్చినప్పుడు, సంబంధిత తహసిల్దార్ కచ్చితంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన గడువులోపు రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాల్సిందిగా సూచిస్తూ అందుకనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. 'ఎల్ నినో' ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం (సుమారు 50 శాతం వరకు లోటు) నమోదయ్యే అవకాశం ఉన్నందున, 'ఎల్ నినో' ప్రభావం వ్యవసాయ రంగం పై పడకుండా క్షేత్ర స్థాయిలో ఇప్పటి నుండే ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోతహించేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పాల్గొని జిల్లాలో 22ఏ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వివరించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి మాధురి, జిల్లా వ్యవసాయశాఖ జెడి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ బాషా, కలెక్టరేట్ రెవెన్యూ సెక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# యోగేంద్ర ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ ఎం విజయ సునీత

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అనిల్ కుమార్, మండల తాసిల్దార్ వాసుదేవరావు, ఇన్చార్జ్ ఎంపీడీవో మురళి, మండల విద్యాశాఖ అధికారి రాజశేఖర్‌రెడ్డి, ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ హేమలత, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మీ స్పందన స్ఫూర్తిదాయకం..!



భయపడాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ దిశగా ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడడంలో సత్వర వైద్య సహాయం అందడంలో ' గుడ్ సమారిటన్లు ' గా నిలిచిన మద్దిపాడు మండలం మల్లవరం గ్రామానికి చెందిన రవి ప్రసాద్, మార్కాపురం జిల్లా పెద్దారవీడు మండలం బొద్రెడ్డిపల్లి గ్రామానికి చెందిన డి.వెంకట రమణారెడ్డిలను ఈ సమావేశంలో ఘనంగా సత్కరించి ఆర్థిక సహాయం అందించారు. రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రాహత్ వంటి పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో డిటిసి ఆర్ సుశీల, ఒంగోలు ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఎస్ఈ రవినాయక్, డీఈవో రేణుక, డీఎస్ఓ పద్మశ్రీ, డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ హేమంత్, జిజిహెచ్ సూపరింటెండెంట్ మాణిక్యరావు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సత్యనారాయణ, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రతినిధులు, అన్ని మున్సిపాలిటీల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 16)**

సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో మార్కాపురం నియోజకవర్గ విజయోత్సవ సభ " రెండేళ్ల నమ్మకం - సంక్షేమం అభివృద్ధి" సభ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి గురించి వివరించారు. మార్కాపురం ప్రాంత ప్రజల చిరకాల కోరిక మేరకు 28.12.2025న ప్రకాశం జిల్లా నుండి 4 నియోజక వర్గాలతో కూడిన 21 మండలాలను వేరుచేసి నూతనంగా మార్కాపురం జిల్లా అవిర్భవించబడిందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ళ కాలంలో మార్కాపురం నియోజకవర్గ పరిధిలో 2024-25, 2025-26లో ప్రతిష్టాత్మకమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమముల వివరాలు తెలిపారు. "తల్లికి వందనం" పథకము క్రింద ఇప్పటి వరకు 23 వేల 96 మంది విద్యార్ధులు 28కోట్ల7లక్షల రూపాయలు ఆర్థికప్రయోజనం పొందియున్నారు. "డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం" పథకము క్రింద ఇప్పటి వరకు 23 వేల 209 మంది విద్యార్థులు 15 కోట్ల 21 లక్షల 16 వేల రూపాయలు ఆర్థికప్రయోజనం పొందియున్నారు. "స్టూడెంట్స్ కిట్స్" పథకము క్రింద ఇప్పటి వరకు 26 వేల 346 మంది విద్యార్థులకు 12 కోట్ల 3 లక్షల రూపాయల స్టూడెంట్స్ కిట్స్ పంపకం చేయడం జరిగింది. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం క్రింద ఇప్పటి వరకు 31 వేల 894 మంది లబ్దిదారులకు 330 కోట్ల 55 లక్షల రూపాయల ఆర్థిక ప్రయోజనం పొందియున్నారన్నారు. "స్త్రీ శక్తి" (ఉచిత బస్సు) పథకం క్రింద ఇప్పటి వరకు 29 లక్షల మంది మహిళలు 13 కోట్ల 83 లక్షల 96 వేల రూపాయల లబ్ది పొందారన్నారు. ఉచిత బస్సు పథకం క్రింద ఇప్పటి వరకు దివ్యాంగులు 13 లక్షల 60 వేల రూపాయల ఆర్థిక ప్రయోజనం పొందియున్నారని చెప్పారు. దీపం 2 పథకం క్రింద ఇప్పటి వరకు 2 లక్షల 45 వేల 727 మంది లబ్దిదారులకు సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్ చొప్పున 20 కోట్ల 76 లక్షల రూపాయల ఆర్థిక ప్రయోజనం పొందారన్నారు. "అన్న క్యాంటీన్ల పునః ప్రారంభం" పథకం క్రింద నిరుపేద సామాన్యుల ఆకలి తీర్చి, రుచికరమైన ఆహారాన్ని ఐదు రూపాయలకే అందించాలనే లక్ష్యంతో జిల్లాలో 3 పట్టాణాలలో (మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి) అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించడమైందన్నారు. నూతనంగా 1 అన్నా క్యాంటీన్‌ను గ్రామీణ ప్రాంతమైన ఎర్రగొండపాలెంలో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ - పియం కిసాన్ పథకం క్రింద ఇప్పటి వరకు 32 వేల 965 మంది రైతులు 65 కోట్ల 93 లక్షల రూపాయల ఆర్థిక ప్రయోజనం అందుకున్నారని తెలిపారు. ఆటో డ్రైవర్ సేవలో పథకం క్రింద ఇప్పటి వరకు 1831 మంది 2 కోట్ల 74 లక్షల రూపాయల ఆర్థిక ప్రయోజనం లభించిందన్నారు. గృహ నిర్మాణం - అందరికి ఇల్లు పథకం క్రింద ఇప్పటి వరకు 3 వేల 406 మంది లబ్దిదారులు 12 కోట్ల 33 లక్షలు రూపాయల ఆర్థిక ప్రయోజనం పొందారన్నారు. పాస్టర్ గౌరవ వేతనం క్రింద ఇప్పటి వరకు 58 మంది పాస్టర్‌లు 52 లక్షల 20 వేల రూపాయల ఆర్థిక ప్రయోజనం పొందారని చెప్పారు. ఇమామ్, మౌజమ్ గౌరవ వేతనం క్రింద ఇప్పటి వరకు 34 మంది పాస్టర్లు 1 కోటి 12 లక్షల రూపాయల ఆర్థిక ప్రయోజనం పొందారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ పథకం క్రింద ఇప్పటి వరకు 8 వేల 807 మంది ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులు 6 కోట్ల 78 లక్షల రూపాయల ఆర్థిక ప్రయోజనం పొందారని తెలిపారు. డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ పథకం క్రింద ఇప్పటి వరకు 11 వేల 5 మందికి 24 కోట్ల 92 లక్షల వేలతో శస్త్ర చికిత్సలు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇంచార్జ్‌లు, బిఎల్ఏలు పాల్గొన్నారు.

# విజయోత్సవ సభను జయప్రదం చేయండి పోతినేని శ్రీనివాసరావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)**

కూటమి ప్రభుత్వ రెండేళ్ళ అభివృద్ధి, సంక్షేమ విజయోత్సవ సభను జయప్రదం చేయాలని మద్దిపాడు మండల సీనియర్ టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్) మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు అయిన సందర్భంగా రెండు సంవత్సరాల్లో సంతనూతలపాడు నియోజకవర్గంలో సంక్షేమ పథకాలతో ప్రజల మనసు గెలిచి, అభివృద్ధి, సంక్షేమంతో దూసుకుపోతున్న సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ సారథ్యంలో పేర్నమెట్ట లింగారెడ్డి కళ్యాణ మండపంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమ విజయోత్సవ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు నియోజకవర్గంలోని టిడిపి, కూటమి నాయకులు తరలివచ్చి విజయోత్సవ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను ప్రతిఘటిస్తాం

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి
కంకణాలు ఆంజనేయులు
పొగాకు రైతుల ఉద్యమానికి
వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ సంఘీభావం


(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రూపురేఖలు మార్చి ప్రభుత్వం తెస్తున్న కొత్త చట్టం లోని నిబంధనలు పేదలకు నష్టం కలిగించేలా ఉన్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అన్నారు. పాత చట్టం యొక్క స్ఫూర్తికి విరుద్ధంగా కొత్త చట్టంలో ఉన్న అంశాలను తొలగించాలని, లేనిచో పేదలను సమీకరించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం స్థానిక సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పాత చట్టంలో గ్రామీణ పేదలు ఏడాదిలో ఎప్పుడైనా పని కావాలని కోరే హక్కు ఉందని, పని కల్పించలేక పోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఆ చట్టం చెబుతున్నదని తెలిపారు. కొత్త చట్టంలో రెండు నెలల పాటు పనిని నిషేదిస్తారని, ఆ సమయంలో అర్జీ పెట్టుకున్నా స్పందించే నాథుడే ఉండడని తెలిపారు. పాత చట్టంలో 90 శాతం ముందుగా కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించేదని, రాష్ట్ర ప్రభుత్వం వాటా 10 శాతం కాస్త ఆలస్యమైనా పని సజావుగా సాగేదని తెలిపారు. కొత్త చట్టంలో 40% నిధులు ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయాలని ఆ తరువాతనే 60 శాతం కేంద్రం నిధులు కేటాయిస్తుందన్నారు. అసలే అప్పుల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులు కేటాయించలేక పోతే ఉపాధి హామీ అటకెక్కుతుందని అన్నారు. పాత చట్టం ప్రకారం ఏడాదికి 100 రోజులు పని దినాలు కేటాయిస్తున్నా, ఆచరణలో 35 నుండి 45 రోజుల్లో మాత్రమే ఉపాధి శ్రామికులకు పని లభిస్తున్నదని అన్నారు. ఆ



రిత్యా చూస్తే కొత్త చట్టంలో 125 రోజులకు పెంచామని చెప్పటం ఆర్భాటపు ప్రచారమేనని అన్నారు. 125 రోజులు పని కల్పించాలి, లేని స్థితిలో పని కావాలని కోరిన ఉపాధి శ్రామికులందరికీ 125 రోజులకు రోజుకు 307 రూపాయల చొప్పున ఉపాధి హామీ వేతనం మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ శ్రామికులకు వినియోగించే నిధులతో గ్రామీణ పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, పేదరికం నిర్మూలించ బడుతుందని, వలసలు నివారించబడతాయని ఆయన అన్నారు. ఇలాంటి పథకాలను పట్టణాలకు కూడా విస్తరిస్తే, దేశ ఆర్థిక సంక్షోభాన్ని నివారించవచ్చని మేధావులు చెబుతున్న మాట ప్రధాని మోడీ చెవికి ఎక్కకపోవటం విచారకరమని అన్నారు. జూలై ఒకటో తేదీన ప్రారంభించే కొత్త చట్టంలో ప్రజానుకూల చర్యలు చేపట్టకపోతే నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. జిల్లా నాయకులు కేజీ మస్తాన్ మాట్లాడుతూ పొగాకు రైతులు గిట్టుబాటు ధరల కోసం చేస్తున్న ఉద్యమానికి వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ సంఘీభావాన్ని తెలుపుతున్నదన్నారు. ఈ సమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు జాలా అంజయ్య, జిల్లా నాయకులు ఎం ఆంజనేయులు, కే వెంకటేశ్వర్లు, వెల్లంపల్లి ఆంజనేయులు, డి జాన్, ఉబ్బా వెంకటేశ్వర్లు, ఎం సుభాన్, వి మోజస్, పారాబతిన శ్రీను, అన్నవరపు శేషారావు, మల్లెల సంపూర్ణ, డి జయమ్మ, ఈదర సుబ్బారావు, కే అనిల్, డి మాణిక్యరావు, తదితరులు పాల్గొన్నారు.

## సర్ ని పారదర్శకంగా నిర్వహించాలి



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 16)

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పారదర్శకంగా, పక్షపాతం లేకుండా మరియు కచ్చితంగా పూర్తి చేయాలని పర్చూరు నియోజకవర్గ ఓటు నమోదు అధికారి లవన్న అన్నారు. మంగళవారం మండలంలోని కడవకుదురు గ్రామంలో జరుగుతున్న సర్ సర్వే ను పరిశీలించారు. బిఎల్ఓ ద్వారా వివరాలు అడిగి తెలుసుకుని సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఇఅర్ఓ యస్ లవన్న, పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గ సూపర్వైజర్ పివిసి కళ్యాణ్, బిఎల్ఓ కే నాగేశ్వరరావు, విఅర్ఓ మునీర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన జీవీ సుబ్బారెడ్డి




(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూన్ 16)

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను బద్వేల్ నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు జీ.వీ సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలు, పార్టీ కార్యకర్తల సమస్యలను ఆయన లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గతంలో చర్చించిన చెన్నంపల్లి పాఠశాల (స్కూల్) సమస్యను జీవీ సుబ్బారెడ్డి మరోసారి మంత్రికి గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఈ పాఠశాల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆయన కోరారు. దీనిపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని, కార్యకర్తల సమస్యలతో పాటు చెన్నంపల్లి స్కూల్ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సుబ్బారెడ్డి తెలిపారు.

తూకాలలో మోసం చేస్తే

## కఠిన చర్యలు తీసుకుంటాం లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూన్ 16)





ఎపోరుమామిళ్ల, బద్వేలు మండలాల్లో లీగల్ మెట్రాలజీ శాఖ ఇన్స్పెక్టర్ రమేష్ రెడ్డి మంగళవారం విస్తృతమైన తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా పత్తి తూకాలు వేస్తున్న ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లను (కాటాలను) పరిశీలించగా, వాటిలో తూకం తేడాలు ఉన్నట్లు గుర్తించారు. దీనిపై తక్షణమే కేసు నమోదు చేసి, సదరు వేయింగ్ మిషన్లను సీజ్ చేశారు. అంతేకాకుండా, స్థానిక ఎరువుల దుకాణాలు, ఎలక్ట్రికల్ షాపులు, కిరాణా దుకాణాలలోనూ అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను మొత్తం 5, కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ రెడ్డితో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా వెరిఫికేషన్ చేయించని కాటాలను వాడినా, వినియోగదారులకు తూకాల్లో మోసం చేసినా, అలాగే వస్తువులను అధిక ధరలకు విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను దళారులకు అమ్మేటప్పుడు, వారు వాడుతున్న కాటాలకు లీగల్ మెట్రాలజీ శాఖ వెరిఫికేషన్ ఉందో లేదో తప్పకుండా సరిచూసుకోవాలన్నారు. కేవలం ప్రభుత్వ గుర్తింపు పొంది, సర్టిఫైడ్ అయిన కాటాల ద్వారానే తమ ఉత్పత్తులను విక్రయించాలన్నారు. తూకాల్లో గానీ, ధరల్లో గానీ ఏదైనా మోసం జరుగుతోందని అనుమానం వస్తే వెంటనే అప్రమత్తమై, లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

## వైసిపి అగ్ర నేత సజ్జలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ స్టేట్ సెక్రెటరీ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 16)

వైసిపి పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఉదయం తన నివాసంలో ఆయనను ఆ పార్టీ రాష్ట్ర సెక్రెటరీ, కొండపి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్ మర్యాద పూర్వకంగా కలసి బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆయన అలీబెగ్ కు సూచించారు. అదే సందర్భంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సజ్జల ఆదేశించినట్లు వైసిపి స్టేట్ సెక్రెటరీ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్ అన్నారు.

## నూతన తహసిల్దార్ వాసుదేవరావును కలిసిన బీజేపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జూన్ 16)

మండల రెవెన్యూ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వాసుదేవరావుని భారతీయ జనతా పార్టీ మండల నాయకులు, మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా రెవెన్యూ సేవలు అందిస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా కొనసాగి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఎమ్మార్వో వాసుదేవరావు నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ముని మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు పాతకోటి రాజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రు పిచ్చయ్య, హరికృష్ణ, నరసింహరావు, శ్రీనివాసరెడ్డి, సోమశేఖర్, సాయి, ప్రసాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువులు పంపిణీ గురించి అవగాహన



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జూన్ 16)

మండలంలోని వ్యవసాయ కార్యాలయంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది, ఎరువుల డీలర్స్‌తో ఏపీఏఎంఎస్ ద్వారా యూరియా, డిఏపి పంపిణీ గురించి అవగాహన కార్యక్రమం సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ 2026 సీజన్ సంబంధించి యూరియా, డిఏపి ఏఐఎంఎస్ యాప్ ద్వారా మాత్రమే పంపిణీ చేయవలెనని దాని యొక్క విధి విధానాలను రైతు సేవ కేంద్రం సిబ్బందికి, ఎరువులు డీలర్స్ కి శిక్షణ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రైతులు ఎవరు ఈ విధానం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేసి ఉన్నారు. ముందుగా రైతు సేవ కేంద్ర సిబ్బంది గత సీజన్లో రైతులేసిన పంటలను ఏపి ఏఐఎంఎస్ యాప్ లో వెరిఫికేషన్ కంప్లీట్ చేసి తరువాత డీలర్లను అనుసంధానం చేయడం ద్వారా రైతులు వారికి కావాల్సిన యూరియా, డిఏపి రైతులు ఎక్కడైనా తీసుకోవచ్చు. ఈ విధానంలో రైతుకు మూడు విడతలుగా యూరియా, డిఏపి ఇచ్చే విధంగా ఉంటుంది. ఈ విధానంలో రైతు యొక్క పొలం సంబంధించిన వివరాలు కనిపించని ఎడల రైతు సేవ కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా ఆన్లైన్‌లో లేని పొలాలకు సంబంధించి వివరాలను మండల వ్యవసాయ అధికారి ద్వారా నమో చేసుకోవచ్చని తెలిపారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది, ఎరువుల డీలర్స్ ఏపీ ఏఎంఎస్ యాప్ ద్వారానే యూరియా, డిఏపి పంపిణీ చేయగలరని ఈ విధానంలో కాకుండా వేరే విధంగా పంపిణీ చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసి ఉన్నారు. ఈ విధానం వల్ల రైతులు ఎవరు అపోహలు చెందవద్దు అని సకాలంలో యూరియా, డిఏపి పక్కదారి పట్టకుండా ఉంటుందని అదేవిధంగా రైతులకు సకాలంలో యూరియా, డిఏపి అందుతుందని తెలియజేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బడే సంగమేశ్వరరెడ్డి, రైతు సేవ కేంద్రం సిబ్బంది, ఎరువుల షాపుల డీలర్స్ పాల్గొన్నారు.

## డయేరియాపై అవగాహన ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 16)

స్థానిక ప్రాథమిక వైద్యశాల నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు మంగళవారం వైద్య అధికారి రవి కిరణ్ ఆధ్వర్యంలో డయేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్య అధికారి రవి కిరణ్ మాట్లాడుతూ డయేరియాను నివారించాలంటే పరిశుభ్రత పాటించటం చాలా ముఖ్యం. నీటిని కాచి చల్లార్చి వడపోసి తాగాలని తెలిపారు. అపరిశుభ్రంగా ఉండే చోట ఆహారం తినకూడదని, ఈగలు వాలిన వాటిని తినటం వల్ల డయేరియాతో పాటు కామెర్లు, టైఫాయిడ్, కలరా వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. డయేరియా బారిన పడిన వారికి జింక్ టానిక్ తప్పనిసరిగా ఇవ్వాలని, పిల్లలకు వయసును బట్టి సిరప్, పెద్దవారికి మాత్ర రూపంలో అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు మల్లికార్జున, సునీల్, సిహెచ్వో భాస్కరరావు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారులకు జరిమానా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఉత్తర్వుల మేరకు విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలలో భాగంగా ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ వారు చెక్ చేస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో 35 మందిని 16వ తేదీన కోర్టు వారి వద్ద హాజరు పరచగా 33 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున రూ.3,30,000 జరిమానా, ఇద్దరికీ 2 రోజులు జైలు శిక్ష విధించారని ఒంగోలు ట్రాఫిక్ సీఐ హాజరత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, వాహనదారులందరూ రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.






# తాగునీటి కుళాయిలు తుప్పు పట్టి లీకులు ఏర్పడ్డాయి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 16)

కనిగిరి పురపాలక సంఘ పరిధిలోని ఆర్‌డబ్లుఎస్ కార్యాలయం వద్ద గల త్రాగునీటి కుళాయిలు తుప్పు పట్టి లీకులు ఏర్పడినవని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ పి శ్రీధర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటనలో భాగంగా నీటిని సరఫరా చేసే కుళాయిలను వెంటనే రిపేర్ చేసి నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. నీటిని సరఫరా చేసే పైపులైను, కుళాయిలు మరమ్మత్తు చేయుచున్నందున రెండు రోజులు వరకు మరమ్మత్తులు పనులు చేయనున్నట్లు తెలిపారు. కనిగిరి పట్టణం ప్రజలకు త్రాగు నీటిని అందించే కుళాయిలు మరమ్మత్తులు చేయడం వలన బుధవారం, గురువారం వరకు ప్రధాన కుళాయిల వద్ద నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ నిరంతరం నీటిని సరఫరా చేసే ట్యాంకు వద్ద గల రెండు కుళాయిల వద్ద నీటిని పట్టుకోవలసినదిగా కోరారు. కావున పట్టణ ప్రజలందరూ దీనిని గ్రహించి ట్యాంకు సమీపంలో గల కుళాయిల వద్ద నీరు పట్టుకోవాలని సూచించారు. ప్రజలు ట్యాంకు సమీపంలోని రెండు కుళాయిల వద్ద త్రాగునీరు పొందాలని, మరమ్మతు పనులకు సహకరించాలని కమీషనర్ కోరారు.

# మునిసిపల్ సిబ్బందికి ప్రత్యేక యోగా శిక్షణ






(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 16)

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సూచనలతో మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ ఆధ్వర్యంలో కనిగిరి పురపాలక సంఘ పరిధిలో "యోగాంధ్ర" కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం పురపాలకసంఘం కార్యాయలంలో మునిసిపల్ సిబ్బందికి ప్రత్యేక యోగా శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకుడు రమణారెడ్డి మాట్లాడుతూ నిత్య జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని, రోగనిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని వివరించారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల మన ఆలోచనలపై మనకు నియంత్రణ లభిస్తుందని, మానసిక ఒత్తిడి దూరమై అంతర్గత శక్తి పెంపొందుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను అలవర్చుకుని, ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు, హెల్త్ ఇన్స్పెక్టర్ చేన్నకేశవ, మునిసిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ కి ఎన్నికైన ఆర్ట్ ఆఫ్ లివింగ్

## యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 16)

గిద్దలూరు గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ జర్మనీ ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటి వారు తాను గత 35 సంవత్సరాల నుండి స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలలో నిరంతరం సేవలు అందిస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి ని సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారికి గౌరవ డాక్టరేట్‌కు ఎన్నిక చేశారని తెలిపారు. ఆధ్యాత్మికంగా సామాజికంగా సేవలలో భాగంగా అనాధశవాలకి అంత్యక్రియలు మొక్కలు నాటే కార్యక్రమం పేద విద్యార్థులకు విద్యాసామాగ్రి దాతల సహాయంతో అందించటం అసాంఘిక కార్యక్రమాల పై ప్రజలకు ఉత్తమ అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. నిరుపేదలుగా ఉండి నడవలేని స్థితిలో ఉన్న వారికి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకెళ్లి వైద్యం చేపించటం ఆదరణ లేని అవ్వ తాతలకు అనాధ సేవాశ్రమాలలో చేర్పించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని యోగా కార్యక్రమాలు ప్రకృతి సముతుల్యంగా ఉండడం కోసం ప్లాస్టిక్ నివారణ మీద అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం, పేదవారు, ఆదరణ లేని వారికి ప్రతి సోమవారం గిద్దలూరులోని కాశి నాయన గుడి ఆవరణం నందు ప్లాస్టిక్ రహిత భోజనం ఏర్పాటు చేయడం, వీటితో పాటు పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్న సందర్భంగా గౌరవ డాక్టరేట్‌కు ఎన్నిక చేసారని తెలిపారు. గౌరవ డాక్టరేట్ తమిళనాడు రాష్ట్రానికి చెందిన పర్యాటక కేంద్రమైన ఊటీ నగరంలో ఈ నెల 20వ తేది ఉదయం జిమ్ పార్క్ హోటల్ ఊటీ శద్దన్ రోడ్ నీలగిరీష్ నందు అందుకోవాల్సి ఉంటుందని బి యన్ నారాయణరెడ్డి తెలిపారు. తనకు అవార్డు రావడానికి సహకరించిన ఆకృతి ఎస్ఎస్ఎఫ్ ఛైర్మన్ కటారి రమాదేవికి కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ అతిధులచే డాక్టరేట్ అందుకోవాల్సి ఉందన్నారు. ఈ డాక్టరేట్ తమ గురుదేవులు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆధ్యాత్మిక గురువు, పరమ పూజ్యశ్రీ రవి శంకర్ గురూజీకి, తన తల్లిదండ్రులకు, తనకు ఆర్థిక సహాయ, సహకారాలు అందిస్తున్న పెద్దలకు, అన్నదమ్ముళ్లకు తమ బిడ్డలకి తోటి ఏఓఎల్ టీచర్స్‌కి అంకితమిస్తున్నామని బి యన్ నారాయణరెడ్డి తెలిపారు.

# విజయోత్సవ సభ విజయవంతం కోసం సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తుముల

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 16)



గిద్దలూరు నియోజకవర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జిల్లా స్థాయి 2 సంవత్సరాల విజయోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో బుధవారం నిర్వహించనున్న సభ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి నియోజకవర్గ స్థాయి ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా వివరించాల్సిన అవసరం ఉందన్నారు. రేపు నిర్వహించే విజయోత్సవ సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభ నిర్వహణ, రవాణా, ప్రజల భాగస్వామ్యం, ఇతర ఏర్పాట్ల పై నాయకులకు దిశానిర్దేశం చేస్తూ ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ స్థాయి ప్రముఖులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట్ మెడికల్ ఎంట్రన్స్ పరీక్షా నిర్వహణ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి




## జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)

నీట్ మెడికల్ ఎంట్రన్స్ పరీక్షా నిర్వహణ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అధికారులను ఆదేశించారు. ఈ నెల 21వ తేదీన ఒంగోలు నగరంలో నీట్ మెడికల్ ఎంట్రన్స్ పరీక్ష జరగనున్న నేపధ్యంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఒంగోలు నగరంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన ఒంగోలు నగరంలో నీట్ మెడికల్ ఎంట్రన్స్ పరీక్ష మొత్తం ఆరు కేంద్రాల్లో పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం, డిఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, డిఎ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయం, డిఆర్‌ఆర్ఎం మున్సిపల్ హై స్కూల్, పివిఆర్ మున్సిపల్ కార్పోరేషన్ బాలుర హైస్కూల్ నందు జరగనున్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి మాధురి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఉపాధి పనులను వెంటనే ప్రారంభించాలి

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శివ నాగరాణి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 16)



మార్కాపురం జిల్లా కరువుతో అల్లాడుతుంటే, ఉపాధి హామీ పనులను ఆపేసి పేదలకు వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఉపాధి పనిని వెంటనే జిల్లా వ్యాప్తంగా ప్రారంభించాలని ఆమె డిమాండ్ చేశారు. వెనుకబడిన మార్కాపురం ప్రాంతంలో, పేద ప్రజల అభివృద్ధి కోసం పెట్టినటువంటి ఉపాధి హామీ పథకాన్ని కేవలం కొంతమంది స్వార్థాల కోసమే ఉపయోగించుకుంటూ పేదలకు వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా చేస్తున్నారని, ఉపాధిలో జరుగుతున్నటువంటి అవకతవకలను, అవినీతిని, అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని , వ్యవసాయ కూలీలకు ఉపాధిని కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు వ్యవసాయ పనులు లేక ఉపాధి పనులు లేక పేద దళితులు, గిరిజనులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కే మాలాద్రి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా బాల నాగయ్య మాట్లాడుతూ వెనుకబడిన మార్కాపురం ప్రాంతంలో ఉపాధితో పాటు పేదలకు ప్రభుత్వ భూములను పంచాలని, ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం కేటాయించి, పక్కా గృహాలు నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కే వెంకటమ్మ, జి నాగమల్లేశ్వరి, టీ ఏడుకొండలు, బి జనార్ధన్, బి వెంకటేశం, ఎం రమేష్, బి ఆదామ్, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నలుగురు నిందితులకు జీవిత ఖైదు

## 6వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి వేల్పుల భవాని

## హత్య కేసులో నిందితులకు శిక్ష పడటంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 16)

హత్య కేసులో నలుగురు నిందితులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ.1,000 జరిమానా విధిస్తూ 6వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి వేల్పుల భవాని బుధవారం తీర్పు వెలువడించారు. కేసు వివరాలను పరిశీలిస్తే కొమరోలు పోలీస్ స్టేషన్‌లో 28.09.2015న టేకులపెంట గ్రామానికి చెందిన లింగయ్య ఇతరులతో తరచూ గొడవలు పడుతూ గ్రామంలో ఆధిపత్యం కొనసాగిస్తుండగా, అదే గ్రామానికి చెందిన కొండమల్ల శివ ధైర్యంగా అతని తప్పులను ప్రశ్నిస్తున్నాడు. ప్రతి విషయంలో తనకు భయపడకుండా అడ్డుతగులుతున్నాడనే కారణంతో శివ పై లింగయ్య కక్ష పెంచుకొని, శివను శాశ్వతంగా అంతమొందించాలని నిర్ణయించుకొని లింగయ్య, గత విభేదాలను మనసులో పెట్టుకుని 27.09.2015న నలుగురు నిందితులు మృతుడు శివ ఇంటి వద్ద మారణాయుధాలతో దాడి చేయగా శివ అక్కడికక్కడే మరణించాడు. ఈ ఘటన పై కొమరోలు పోలీస్ స్టేషన్‌లో అప్పట్లో కేసు నమోదు చేశారు. అప్పటి గిద్దలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎండీ ఫిరోజ్, వి శ్రీరామ్ దర్యాప్తు చేపట్టి, నిందితులను అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. అనంతరం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం విజయలక్ష్మి ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్ట్‌లో సమయానుసారం హాజరుపరుస్తూ మార్కాపురం జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితుడు పై నేర నిరూపణ చేసినందున 16.06.2026న 6వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి వేల్పుల భవాని నలుగురు నిందితులకు జీవిత ఖైదీ, ఒక్కొక్కరికి రూ.1000ల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కేసులో నిందితులు వీర్నేని లింగయ్య, మేకల తిరుమలయ్య, మేకల కోటయ్య, మేకల చిన్న అల్లూరమ్మలకు జీవిత ఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ఈ కేసులో ముద్దాయిలకు శిక్ష పడటంలో కృషి చేసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కరణం విజయలక్ష్మి, అప్పటి పోలీస్ అధికారులు, గిద్దలూరు రూరల్ సీఐ జె రామకోటయ్య, కొమరోలు ఎస్ఐ జె నాగరాజు, కోర్ట్ లైజన్ సిబ్బంది శ్రీనివాసరావు, కొమరోలు కోర్ట్ కానిస్టేబుల్ ఎస్ కె అలీలను మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రత్యేక సమగ్ర సవరణను పరిశీలించిన తహసిల్దార్ కె చిరంజీవి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 16)

మండలంలోని బోడపాడు గ్రామం నందు రెండు పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల యొక్క వివరాలు బిఎల్ఓ యాప్ నందు నమోదు చేయు ప్రక్రియను బిఎల్‌ఓలు, ఆయా రాజకీయపార్టీల ఏజెంట్‌లతో కలిసి పరిశీలన చేసారు. ఒక్కొక్క ఓటర్‌కు రెండు ఫారాలు ఇవ్వడమైంది. అందులో ఒక ఫారం ఓటర్‌కు, రెండవ ఫారం, ఒక పాసు పోర్టు సైజ్ ఫోటో అలాగే అట్టి ఫారం పై ఓటర్ సంతకం చేసి బిఎల్‌ఓకి అందజే యవలసిదిగా ఓటర్లకు సూచించారు. ఓటర్ల జాబితా సక్రమంగా తయారు అయ్యేలా చర్యలు తీసుకోవాలని బిఎల్‌ఓలను ఆదేశించారు.

# రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)

ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని గాంధీ పార్క్ నుండి రంగారాయుడు చెరువు వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుచున్నవి. అందులో భాగంగా న్యూ ఫిల్టర్ బెడ్ నుండి రంగారాయుడు చెరువుకు వెళ్ళు 400 ఎంఎం డయా ఎంఎస్ పైపులైన్ రోడ్డు విస్తరణ చేయు ప్రాంతంలో రోడ్డు కన్న ఎక్కువ ఎత్తులో ఉందన్నారు. ఆ పైపులైన్, స్లూయిస్ వాల్వ్‌ను చెరువు ప్రక్కకు మార్చవలసిన దృష్ట్యా 20.06.2026న నగరంలోని సమతా నగర్, బాలాజీరావుపేట, సుందరయ్య భవన్ రోడ్డు, బిలాల్ నగర్, అంజయ్య రోడ్డు, దాని చుట్టూ ప్రక్కల ప్రాంతాల వారికి మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడునని తెలియచేశారు. సదరు ప్రాంతముల వారికి మరలా 23.06.2026న యధావిధిగా మంచినీటి సరఫరా చేయబడుతుందన్నారు. ఈ ప్రాంతాల వారు ఈ విషయాన్ని గమనించి నగరపాలక సంస్థ వారికి సహకరించాల్సిందిగా కోరారు.

# జూలై 10న అంగన్వాడీల ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)

అంగన్వాడీల వేతనాల పెంపు, ఇతర సమస్యల పరిష్కారానికై జూలై 10న కోర్కెల దినోత్సవం సంధర్బంగా చలో కలెక్టరేట్ ను జయప్రదంచేయాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె. సుబ్బరావమ్మ పిలుపునిచ్చారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఒంగోలు సిఐటియు ఆఫీసులో జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ ఇంద్రావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ గారు హాజరైనారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన అంగన్వాడీలకు 42 రోజుల సమ్మెలో ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదు.మహిళలలైన అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలుచేయడం పట్లకాని, తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు ఇస్తామన్న హామీపట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. మినీలను మెయిన్ చేయడం గానీ గ్రాట్యూటీ కానీ మా పోరాట ఫలితంగానే ప్రభుత్వం తప్పని పరిస్థితుల్లో చేసిందన్నారు. ఐఫా ఆధ్వర్యంలో గ్రాట్యుటి కోసం పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా పోరాటం చేసినందువల్ల ఈ రోజు గుజరాత్ రాష్ట్రంలో కర్ణాటక రాష్ట్రంలో గ్రాట్యూటీని అమలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా మార్చి 2 చలో విజయవాడ సందర్భంగా ప్రభుత్వం హామీ ఇచ్చింది. గ్రాట్యూటీని 1972 సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం అమలు చేయాలని, కొర్రీలు పెట్టకుండా సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఐసిడిఎస్‌కు నిధులు కేటాయించి నాణ్యమైన పౌష్టికాహారం లబ్ధిదారులకు అందించాలన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలను ప్రయివేట్ విధ్యాసంస్థలలో చేర్చుకోకుండా జీఓ ఇవ్వాలని, ప్రీస్కూల్ సక్రమంగా జరిగేలాగా అంగన్వాడీలకు ఇతర పనులు అప్పజెప్పకుండా సక్రమంగా ఐసిడిఎస్ లక్ష్యానికి చేరుకునే విధంగా ప్రభుత్వాలు తోడ్పాటు అందించడం లేదన్నారు. ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే విధంగా రకరకాల యాప్ పెట్టి అంగన్వాడీల పై పని భారం పెంచి షుగర్, బీపీ, హార్ట్ స్ట్రోక్‌లు వచ్చే విధంగా టెన్షన్ పెడుతున్నారన్నారు. వేతనాలు పెంచమంటే డబ్బులు లేవు అని చెబుతూనే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతోటి ఎకరం 99 పైసలకు పెద్ద, పెద్ద కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు మొండి చెయ్యి చూపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్లకు పన్ను రాయితీలు ఇస్తూ కార్మికులకు మొండి చెయ్యి చూపిస్తూ ఉంది. ఇంకొక వైపున సంవత్సరానికి 10 శాతం నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం మాత్రం ఖర్చులు తగ్గించుకోండి అని మన ప్రధానమంత్రి చెబుతూ గ్యాస్, పెట్రోల్, డీజిల్ రేట్లు విపరీతంగా పెంచుతున్నారు. దీని కారణంగా నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీన్ని తీవ్రంగా యూనియన్‌గా వ్యతిరేకిస్తున్నామన్నారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌కు సరిపోయినన్ని నిధులు కేటాయించాలని, నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని, గ్రాట్యూటీ సక్రమంగా అమలు చేయాలని అంగన్వాడీలకు పెన్షన్ పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని లేని పక్షంలో అంగన్వాడీల కోర్కెల దినం జూలై 10వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల దగ్గర మహా ధర్నా చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీలకు అనేక సమస్యలు ఉన్నాయని, జాయింట్ మీటింగు వేయమని సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు కోరిన వేయడం లేదని ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని, హెల్పర్స్‌కు ప్రమోషన్స్ సక్రమంగా ఇవ్వడం లేదని ఐవిఆర్ కాల్స్ ప్రజలు ఫోన్లు ఎత్తకపోతే అనుకూలంగా మెసేజ్ చేయకపోతే అంగన్వాడీలకు మెమోలు, షోకాజ్ నోటీసులు ఇవ్వడం ఎంతవరకు కరెక్టు ఇది సరైనది కాదన్నారు. అంగన్వాడీలు సేవ చేసేది పేద ప్రజానీకానికి మహిళలకు పసిబిడ్డలకు చేస్తారు వీళ్ల దగ్గర ఫోన్లు ఉండొచ్చు ఉండకపోవచ్చు పసిబిడ్డలతోటి ఫోన్లు కుదరక ఎత్తకపోవచ్చు కొంతమందికి ప్రభుత్వ ఫోన్లు అయితే రిజెక్ట్ చేస్తారు. అంత మాత్రం చేత మెమోలు ఇవ్వడం సరైంది కాదని, ఇస్తే ఊరుకోమని అన్నారు. జిల్లా అధికారులు పీడీ వెంటనే జాయింట్ మీటింగ్ వేయాలని, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో జూలై 10 పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమంలో పాల్గొంటామని పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకత్వం ఎన్ ధనలక్ష్మి, హేమీమా, క్రాంతి కుమారి, చిన్నమ్మాయి, తదితరులు పాల్గొన్నారు.




# ప్రతిభ గలిగిన పేద విద్యార్థులకు రూ.1,08,000 ఫీజులు చెల్లించిన సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)

ఒంగోలు నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ప్రతిభ కలిగిన ఇద్దరు పేద విద్యార్థులకు రూ.56,000, రూ.52,000లు ఇంటర్ మొదటి సంవత్సరం చదువు కొరకు ఫీజులు చెల్లించడం జరిగింది. అద్దంకి పట్టణానికి చెందిన తెనాలి హిమవర్షిత్ 587 మార్కులు సాధించగా కాలేజ్ యాజమాన్యం ఉచిత చదువుకు ముందుకు రాగా, హాస్టల్ ఫీజ్, మెటీరియల్ కోసం మొత్తం రూ.52 వేలు సహాయం కోసం సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వారిని సహాయం కోసం సంప్రదించగా వారు సహాయం అందించడం జరిగింది. అలాగే శ్రీశైలం పట్టణానికి చెందిన మాలి పటేల్ రక్షిత అనే విద్యార్థిని తండ్రిని కోల్పోయి తల్లి చిన్న బంకు నడుపుకుంటుంది. అయినను రక్షిత కష్టపడి 553 మార్కులు సాధించగా, ఆమెకు హాస్టల్ ఫీజ్, మెటీరియల్, యూనిఫాం కోసం మొత్తం రూ.56 వేలు సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ప్రవాస భారతీయుడు మహేష్ తుమ్మల సహకారంతో విద్యార్థులకు ఈ సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సెక్రెటరీ షేక్ సర్దార్ భాష స్వయంగా పాల్గొని కాలేజీలో ఫీజు చెల్లించడం విశేషం. పిల్లలు బాగా చదువుకుంటే వచ్చే సంవత్సరం కూడా ట్రస్ట్ ఖర్చు భరిస్తుందని ఈ సందర్భంగా ట్రస్ట్ సెక్రటరీ తెలియజేశారు. తమ పిల్లల చదువు కోసం గొప్ప మనసుతో ఆర్థిక సహాయం అందించిన సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వారికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

## మంత్రి గొట్టిపాటి రవికుమార్

(షణ్ముఖ వెలుగు, సంతమాగులూరు, జూన్ 16)

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం పుట్టావారిపాలెంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను తెలుసుకుని సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల నుంచి అందిన అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.







# ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 16)

గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్దకు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని ఓటరు నమోదు, సవరణ ప్రక్రియకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలలో ఏవైనా మార్పులు ఉంటే సకాలంలో సవరించుకోవాలని తెలిపారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌ఏ ఉల్లాపు బాల చెన్నయ్య, బిఎల్‌ఓ మల్లెల మౌనిక, అడ్మిన్ శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

## 19న ఒంగోలులో జరిగే ట్రాక్టర్ ర్యాలీకి తరలిరండి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 16)

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, పొగాకు రైతుల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ఈనెల 19న ఒంగోలులో జరిగే ట్రాక్టర్ ర్యాలీ కి రైతులందరూ తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే జయంతిబాబు కోరారు. మంగళవారం ఉదయం కందుకూరులోని 27వ పోగాకువేలం కేంద్రం వద్ద రైతులను ఉద్దేశించి జే జయంతిబాబు మాట్లాడారు. పొగాకు ధర విషయంలో రైతులందరూ సంతృప్తికరంగా ఉన్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కే అచ్చె నాయుడు పేర్కొనడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. పొగాకు పంట పండించేందుకు రైతులకు అధికంగా ఖర్చులు అయ్యాయని,తీరా పండినపంటకు ప్రభుత్వం ధర కల్పించకపోవడం పట్ల రైతులందరూ ఆందోళనకరంగా ఉన్నారని తెలిపారు. ఇటీవల వ్యవసాయ శాఖా మంత్రి ఇచ్చిన ప్రకటన అందుకు విరుద్ధంగా ఉందని తెలిపారు. రైతులందరికీ కనీస మద్దతు ధర రాక పోగాకు వేలం కేంద్రాల వద్ద నిరసన తెలుపుతున్నా, ప్రభుత్వానికి పట్టకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 19 జరిగే ట్రాక్టర్ ర్యాలీకి అధిక సంఖ్యలో రైతులు తరలి రావాలని కోరారు. మంగళవారం పోగాకువేలం కేంద్రం వద్ద రైతులతో జరిగిన సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు ఎస్‌ఏ గౌస్, జీవీబీ కుమార్, రైతులు టి రమణయ్య, దామా ప్రవీణ్, వలేటి నరసింహం, రామచంద్రారెడ్డి, గుత్త గోపి, తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్‌ఓ, బిఎల్‌ఎలకు శిక్షణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 16)

మండల కేంద్రమైన ఉలవపాడు గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నందు ఎస్‌ఐఆర్ ప్రోగ్రామ్‌లో భాగంగా మంగళవారం ఉదయం బిఎల్‌ఓ, బిఎల్‌ఎ లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ప్రతి బిఎల్‌ఓ వారికీ కేటాయించిన బిఎల్‌ఎలను వెంట పెట్టుకొని డోర్ టు డోర్ వెళ్ళవలసిందిగా మీటింగ్ నందు తెలియపరిచారు. ఎలక్షన్ సర్ మ్యాపింగ్ 95% చేయవలసిందిగా చెప్పడం జరిగింది. కొంత మంది బిఎల్‌ఏలు మేము బిఎల్‌ఓలకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని, ఒక్క ఓటు కూడా విలువ అయింది అని తెలియ పరిచారు. ఈ కార్యక్రమానికి ఉలవపాడు మండల ఏఎస్‌ఓ జె పుష్పలత, ఎస్‌ఐఆర్ ప్రోగ్రాంకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఓ, ఎస్‌ఏ మేడం, జూనియర్ అసిస్టెంట్, 53 పీఎస్‌లకు చెందిన బిఎల్‌వోలు, టిడిపి, వైఎస్‌ఆర్సిపి పార్టీలకు చెందిన 53 మంది బిఎల్‌ఎలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సంబరాలు






**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూన్ 16)**

అట్టహాసంగా రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ళ పాలన విజయోత్సవ సంబరాలను జ్యోతి ప్రజ్వలనతో కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి ప్రారంభించారు. నియోజకవర్గంలోని నలుమూలల నుంచి భారీగా విచ్చేసిన ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చిన మహిళలు రెండేళ్లలో ప్రజలకు కల్పించిన నమ్మకం, చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించేలా విజయోత్సవాలు చేపట్టారు. విజయోత్సవ సంబరాలకు హాజరైన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, టిడిపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బాలిశెట్టి హరి ప్రసాద్, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ, టిడిపి నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాఘవేంద్ర గ్రాండ్ కళ్యాణ మండపం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందిన ప్రజల విజయగాథలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగింద్నాం్ం. నియోజకవర్గంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులకు బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, ఆయా శాఖల అధికారులు వివరించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం రెండు చక్రాలుగా ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వ పాలనకు ప్రతీకగా విజయోత్సవ వేడుకలు సాగాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బాలిశెట్టి హరి ప్రసాద్, బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్, బి కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, బద్వేలు మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, బీజేపీ జిల్లా కార్యదర్శి కేవీ రమణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ వేణుగోపాల్, సీమాంక్ హాస్పిటల్ డైరెక్టర్ జహంగీర్ భాష, బద్వేలు నియోజకవర్గ నాయకులు చెరుకూరి రవికుమార్, పామూరి బాలిరెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి, బాదిరెడ్డి వీరారెడ్డి, ఇమామ్ హుస్సేన్, కొంకుల రాంబాబు, మాచుపల్లి లక్ష్మి దేవి, చెరుకూరి చెంద్రాయుడు, ఓ రమణారెడ్డి, జనసేన నాయకులు ఈశ్వర్‌రెడ్డి, సింగంశెట్టి వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.





## నేడు మార్కాపురం మార్కెట్ యార్డులో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సభ

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 16)**

మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డులో బుధవారం ఉదయం 10 గంటలకు కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సభ జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి , జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, జిల్లాలోని మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం తెదేపా ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొంటారు.

## మోటార్ సైకిల్‌ను ఢీకొన్న కారు ఇద్దరు మృతి







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 16)**

మంగమూరు రోడ్డు సర్కిల్ నందు ఇండియన్ టీ బ్రేక్ ఎదురుగా బుల్లెట్ షోరూం వైపు నుండి వస్తున్న ఏపీ 39 ఎన్ ఏ 4747 నంబర్ గల మారుతి బ్రీజా కారు వస్తూ ముందు పోతున్న మోటార్ సైకిల్ పై వస్తున్న వ్యక్తులను ఢీ కొట్టి అదే విధంగా ముందు నడుచుకుంటూ పోతున్న ఢీకొనగా స్పాట్ లోనే ఒక ఆమె చనిపోయినది. మరో వ్యక్తి వెంకటరమణ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొందుతూ చనిపోయారు. చనిపోయిన వారిలో పాత్లావత్ బుజ్జి బాయ్, కవిలా సజనా, చనిపోయారు. తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కనిగిరి నూతన తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 16)**

కనిగిరి నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన టీవీ కృష్ణ ప్రసాద్‌ని కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బ్రాహ్మణ యువజన కార్యదర్శి సంగరాజు సాయి మనోజ్, బ్రాహ్మణ కళ్యాణ సదన్ చైర్మన్ ధూళిపాళ్ల వీరభద్రరావు, వీఆర్వో రామచంద్రుని రవి, రిటైర్డ్ విఆర్ఓ మాంకాళి ప్రసాద్, గణపవరపు రవి, వాలిచర్ల అంబరీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి చాప చుట్టిన కూటమి ప్రభుత్వం

**వృద్ధాప్య వితంతు పెన్షన్ లే సంక్షేమం కాదు**
**ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమ రక్షణ చట్టాలు అమలు చేయాలి**
**కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పై విజయవాడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో దళిత నేత నీలం డిమాండ్**

**(షణ్ముఖ వెలుగు, విజయవాడ, జూన్ 16)**

గత ప్రభుత్వం రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలను అలాగే దళితుల రక్షణ చట్టాలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమానికి చాప చుట్టిందని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నేలం నాగేంద్రరావు ధ్వజమెత్తారు. విజయవాడలో మంగళవారం రెండేళ్ల కూటమి పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమం రక్షణ పై జరిగిన సమావేశంలో నీలం నాగేంద్ర మాట్లాడారు. తెలుగుదేశం ఎన్నికల మేనిఫెస్టో పేర్కొన్నట్టు 50 ఏళ్ల ఎస్సీ ఎస్టీలకు వృద్ధాప్య పెన్షన్ ఇస్తామన్న హామీని కూడా రెండేళ్లయిన నెరవేర్చలేదన్నారు. కానీ కొన్ని బీసీ కులాలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తున్నారన్నారు. ధనవంతులు భూస్వాములకు కూడా వృద్ధాప్య వితంతు పెన్షన్లు ఇస్తున్నారన్నారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్ నిధులు ఇవ్వకుండా మాల మాదిగ రె ల్లి కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమించి రెండేళ్ల నుండి రూపాయి సబ్సిడీ లోను కూడా మంజూరు చేయలేదన్నారు. మొదటి సంవత్సరం ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్లకు కోట్ల రూపాయలు విడుదల చేసి గ్రౌండింగ్ చేయలేదన్నారు మరలా రెండో సంవత్సరం బాహుబలి సెట్టింగ్లు వేసి తెలుగుదేశం మంత్రులు ఎమ్మెల్యేల చేత కలెక్టరేట్లో నిధులు విడుదల చేస్తున్నట్లు నాటకాలు ఆడేరే కానీ రెండవ సంవత్సరము కూడా రూపాయి సబ్సిడీ రుణం ఇవ్వలేదన్నారు. అలాగే అమరావతిలో రాజధాని పేరిట లక్షల కోట్లు విదేశీ బ్యాంకులు నుండి అప్పు తీస్తున్న కూటమి ప్రభుత్వం బ్యాంకులతో సంబంధం లేకుండా ఎస్సీ ఎస్టీ బిసి నిరుద్యోగులకు ఇచ్చే అంటసఎ, అంసెటసఎ, అసషటసఎ లాంటి పథకాలను కేంద్ర ప్రభుత్వానికి గ్యారెంటీ ఇవ్వకపోవడం వలన రెండేళ్ల నుండి రాలేదన్నారు. అలాగే రాజధాని నిర్మాణానికి లక్షలాది ఎకరాల భూములు సమీకరణ చేసిన చంద్రబాబు ప్రభుత్వం దళితులకు జీవోలు ఇచ్చి కూడా ఇప్పటికీ కూడా స్మశాన భూములు ఇవ్వలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో ఆమోదించి జీవోలు ఇచ్చి విడుదల చేసిన భూ సంబంధిత కోనేరు రంగారావు కమిటీ జీవోలు కలెక్టరేట్ లోనే చెదలు పడుతున్నాయన్నారు. అంటరాని తన నిర్మూలనకు జస్టిస్ పున్నయ్య కమిషన్ జీవోలలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కూడా మర్చిపోయాడన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం నిధులు దారి మళ్లించి కూటమి ప్రభుత్వం పంచ పాండవులు-మంచం కోళ్లు కథల మార్చింది అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ కులాంతర నిధులు కూడా కూటమి ప్రభుత్వం శాఖలు మార్చి సచివాలయంలో ఆన్లైన్ చేసుకోవాలంటు ఆన్లైన్ లేకుండా కాపటం నాటకాలు ఆడుతున్నాయన్నారు. అలాగే దళితులు పోరాడి సాధించుకున్న ఎస్సీ ఎస్టీ చట్టానికి తూట్లు పొడుస్తూ ఏ కోర్టు ఇవ్వని తీర్పును ఎస్సీ ఎస్టీ కేసుల్లో 41గా నోటీసులు ఇచ్చి అగ్రకుల ముద్దాయిలకు గొడుగు పడుతున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ ఫిర్యాదులకు కౌంటర్ కేసులు పెట్టి కూటమి ప్రభుత్వం దళితుల పట్ల కాలకోట కూట నాగులుగా మారారు అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు స్టడీ సర్కిల్ అందని చందమామగా మిగిలాయన్నారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాలో తమ అగ్రకుల స్తులందరికీ కమ్మగా ఉద్యోగాలు ఇస్తున్నాయన్నారు. ఎస్టీ కార్పొరేషన్ రుణమాఫీ చేసిన భూములకు కూడా మూడేళ్లయిన ఎస్టీలకు ఇవ్వకుండా కోర్టులో రూల్స్ వంకతో 16500 ఎకరాలను కూటమి ప్రభుత్వం కబాడీ ఆడుతుందన్నారు. సంక్షేమం అంటే హెలికాప్టర్లో వెళ్లి ప్రతి నెల మొదటి తేదీన వాలంటీర్లు పంచే పెన్షన్ ముఖ్యమంత్రిలు ఎమ్మెల్యేలు పంచటం కాదని ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్లకు మూడవ సంవత్సరం అయినా నిధులు విడుదల చేయాలని నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, రిపబ్లికం పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దేవి ప్రసాద్, వివిధ సంఘాల నాయకులు, మేధావులు, న్యాయవాదులు పాల్గొన్నారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com